''ఈ జీతం విగా మొదటి సంపాదనను కుంటాను.''


''అవును'' — డబ్బు లెక్క పెట్టు కుంటుంది సునీత. అనిర్వచనీయమైన ఆనందం తొణికిసలాడు తుండగా గర్వంగా సురేష్‌ను చూసింది.

— అతని కళ్ళల్లోకి సూటిగా చూసి తనూ నవ్వింది.

''మీరు చాలా గట్టివారే! సరే చెబుతాను. ముందీ మాట చెప్పండి మీకు అదృష్టం మీద నమ్మకం వుందా?''

లేదని తలూపింది.

# బాడ్లక్



## అలహరి రంగసూరి

''అయితే! ఒక రూపాయి యివ్వండి.''

''ఎందుకు?'' — అలవోకగా చూసింది.

''చెబుతానుగా! యివ్వండి!''

''చెబితేగాని యివ్వను.''

''ఎందుకో చెబితే మీరు రూపాయి యివ్వకపోవచ్చు''—అమాయకంగా నవ్వాడు.

''ఎందుకో చెప్పక పోయినా యివ్వనుగా''

''మీకు నమ్మకం వున్నా లేకపోయినా నాకు మాత్రం వుంది. ఆ ఆశతోనే ప్రతీ నెలా లాటరీ టిక్కట్లు కొంటుంటాను. ఇంతవరకు ఫలించలేదనుకోండి. కాని ఎందుకనో యీసారి బంపర్ ప్రైజ్ 12 లక్షలు నేనే కొట్టేస్తాననిపిస్తుంది. ఈ జీతం విగా మొదటి సంపాదన కదూ! అదృష్టం కలిసి వచ్చే సందర్భాలు కూడా యిలాంటివే! అందుకే మీతో జాయింటు టిక్కట్టు కొనాలనివుంది. ఏదీ దయచేసి ఒక రూపాయి యివ్వండి నా రూపాయితో కూడ కలిపి ఒక టిక్కట్టు కొంటాను. మన పంట పండిందో చెరో ఆరులక్షలు...''

''చూడండి! సురేష్! మీ అమాయకత్వానికి నాకు జాలిగావుంది నా అదృష్టం మీద నాకు నమ్మకం లేదు నేను పరమ దరిద్రురాలను. నేను పుట్టిన తరువాతనే మా ఆస్తంతా కర్పూరంలా కరిగిపోయిందట. లాటరీ ఎలాగూ రాదు. అప్పుడు నన్ను మీరు తిట్టుకుంటారు.''

''ఎంతమాట, తిట్టుకోవటమా! అది యీ జన్మలో జరగని పని. అదృష్టం అనేది ఎప్పుడో ఒకప్పుడు వెతుక్కుంటూ వస్తుంది. అది మన నీడనే దాగుడు మూతలు ఆడుతూ వుంటుంది. దాన్ని వల పన్ని మనం పట్టుకోవాలి అందుకు నిరంతరం ప్రయత్నిస్తూ వుండాలి ఒకవేళ రాలేదనుకోండి తిట్టుకోవాల్సిన పనేముంది. మళ్ళీ ప్రయత్నిస్తాం. అంతే'' తేలిగ్గా నవ్వాడు.

''సరే! తీసుకోండి!'' రూపాయి యిచ్చేసి తన ప్రతిస్పందని గబగబా నడుచుకుంటూ బయటపడింది

తనకీరోజు చాలా పవిత్రమయింది. తన తొలి సంపాదన అందుకున్నరోజు. రోజంతా తను చంద్రమండలం వెళ్ళినంత గొప్పగా ఫీలయింది. కాని సురేష్ అదృష్టంగురించి మాట్లాడిన తరువాత తన్నెవరో అమాంతం పాతాళానికి తొక్కేసినట్లని పించింది. ఆలోచన్ల సుడిగుండాల నుంచి గతస్మృతులు ముసురుకొస్తున్నాయి.

తను పుట్టిన సంవత్సరమే తన తండ్రికి వ్యాపారంలో లక్షలక్షలు నష్టం వచ్చింది. తను పుట్టిన తరువాతనే ఆస్తంతా తెగనమ్మవలసి వచ్చింది. ఆ తరువాత కుటుంబమంతా చిన్నాభిన్నమయిపోయింది. దీనంతటికి తన పుట్టుకే కారణమని యింట్లో అందరి అభిప్రాయం. తనెదురుగావస్తే ఏ పని సక్రమంగా జరగదని వాళ్ళ నమ్మకం. తన బాల్యం సూటీ పోటీ మాటలతోనే గడచిపోయింది.

తనతోబాటే పనిచేస్తున్న సురేష్ తన అదృష్టం గురించి మాట్లాడుతూ వుంటే

ప్రపంచమంతా వింతగా తోచి, వికసించిన మనస్సుతో బస్సెక్కింది.

"సునీతా దేవి!..."

బస్సు దిగి ఆఫీసు వైపుగా నడిచే కాళ్ళకు బ్రేకులు పడ్డాయి. వెను దిరిగి చూసింది

—సురేష్ నవ్వుతూ వచ్చాడు.

"అమ్మయ్యా! మీరు కలుస్తారో లేదో నని కంగారుపడి పోయాను. ఈ రోజు మీరు ఆఫీసుకి శెలవు పెట్టాలి."

ఎందుకన్నట్టుగా చూసింది.

"నేనో చిక్కు సమస్యలో ఇరుక్కున్నాను. మీరు పరిష్కార మార్గం చూపించాలి."

"నేనా!"

"అవును! మీరే!"

"ఆఫీసులో మాట్లాడుకుందాం."

"అక్కడ లాభంలేదు. అలా హోటల్లో కూర్చుని తీరిగ్గా మాట్లాడుకుందాం. ఎందుకలా సందేహిస్తున్నారు. నా మీద నమ్మకం లేదా?"— ఎంతో ఆత్మీయంగా అడిగాడు

"అదేంకాదు. నేను క్రొత్తగా ఆఫీసులో జేరి మూడు నెలలన్నా కాలేదు. మరి శెలవు యిస్తారో లేదో?"— సందేహంగా చూసింది.

"ఇస్తారండి. తప్పకుండా యిస్తారు. నేను హామీ యిస్తున్నానుగా. రండి. ప్లీజ్"

"సరే! పదండి."

ఇద్దరూ [illegible] వెళ్ళి హోటల్లో మూలగా సీట్లు చూసుకుని కూర్చున్నారు.

సర్వరు వచ్చి నిలబడ్డాడు.

"ఏరేం తీసుకుంటారు?"— అడిగాడు సురేష్

"ఏమీ తీసుకోను. యిప్పుడే [illegible] భోంచేసి వస్తున్నాను."

"నాకోసం మీరు తీసుకోవాలి" చిన్నగా రిక్వెస్టు చేసాడు.

"అయితే లిమ్కా తీసుకుంటాను."

"అంతేనా?"

"అంతే!"

"సరే!...రెండు లిమ్కాలు పట్రా!" ఆర్డరిచ్చాడు సర్వరికి.

"ఇంతకూ మీ సమస్యేమిటో చెప్పారు కాదూ!" సునీతే సంభాషణ ప్రారంభించింది.

సురేష్ కాసేపు ఏమీ మాట్లాడలేదు. ఏదో మాట్లాడాలని పెదవి విప్పి అంతలోనే పూరుకుంటున్నాడు. సునీతను సూటిగా చూడలేక పోతున్నాడు.

"చెప్పండి! మీ సమస్యేమిటో?" — మళ్ళీ అడిగింది.

"నా గురించి మీ అభిప్రాయం" అడిగాడు.




# నోటి దుర్వాసనను ఆపండి...
# కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
# దంతక్షయాన్ని ఎదుర్కోండి

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత, కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకోండి. కోల్గేట్, ప్రపంచంలోనంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి నోటి దుర్వాసన, బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా ఉంచేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు, దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన శుభ్రీకరణ ఎలా పనిచేస్తుందంటే:




మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.

కోల్గేట్ యొక్క సాటిలేని నురుగు లోతుకు చేరి [illegible] అణువులను బాక్టీరియాను తొలగిస్తుంది.

ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయం నుండి రక్షణ.

[illegible] తాజా శ్వాసకోసం, పళ్ళను తెల్లగా మెరిపించేందుకు ప్రపంచంలో ఎక్కువ మంది, మరే ఇతర టూత్‌పేస్ట్ కన్నా ఎక్కువగా కోల్గేట్‌నే కొంటూ ఉంటారు!




ఒక్క దంతవైద్యులు మాత్రమే దీనికన్న మేలైన దంతరక్షణ సమకూర్చగలరు.

"ఏమీలేదు !"

"లేదా !" తల త్రిప్పి శూన్యంలోకి చూస్తున్నాడు.

"మీ గురించి నన్ను అభిప్రాయం అడగటంలో మీ వుద్దేశ్యమేమిటో నాకు అర్థం కావటంలేదు" నిశితంగా అతని కళ్లల్లోకి చూసింది.

"అబ్బే ఏంలేదు. నేనో దురదృష్టవంతుడ్ని. నాకు నా అనేవారెవరూ లేరు. పుడుతూనే తలి దండ్రులను పోగొట్టుకున్నాను. నన్ను కన్న మూడ రోజులకు హాస్పటల్నించి వస్తున్న మా టాక్సీకి ఏక్సిడెంటయింది. నేనెంత అదృష్టవంతుడ్నో, అమ్మా నాన్నా, టాక్సీ డ్రైవరూ అంత దురదృష్టవంతులు. నేను తప్ప అంతా చనిపోయారు..."

సర్వరు డ్రింక్సుతెచ్చి బల్లమీదుంచాడు.

"మీరు నవ్వుతూ గడిపే జీవితం వెనుక యింత విషాదం వుందా ?"

సురేష్‌ను చూసి జాలిపడింది.

"నా జీవితమో విషాదమని నే నేనాడూ అనుకోలేదు. కేవలం జీవితనే అనుకున్నాను. అందుకే బ్రతక గలిగాను. ఎవరెవరు నన్ను పెంచారో, ఎలా పెరిగానో నాకు గుర్తులేదు. కానీ వారాలు చేసుకుని చదువుకుని డిగ్రీ సంపాదించాను. ఇప్పుడో వుద్యోగస్థుడనయ్యాను..."

"సా ! సారీ..."

"ఎందుకూ ! ఉద్యోగస్థుడ నయినందుకా ?" నవ్వాడు.

"ఛా ! కాదు...మీరిన్ని కష్టాలు పడినందుకు ! !

"సరే ! డ్రింక్సు తీసుకోండి."

లిమ్కా తన ముందుకు తోసాడు.

"ఇంత కాలం నే నివన్నీ కష్టాలనుకోలేదు సునీతా! అలా అనుకుని వుంటే నేను బ్రతక గల్గేవాడినే కాదు కష్టాలనే ముళ్ళు గ్రుచ్చుకున్నా, సుఖాలనే భోగాలు గొడుగు పట్టినా జీవితం జీవితమే! దాని ధ్యేయం, గమ్యం— ఎప్పుడూ సాగి పోవటమే! అని యిన్నాళ్లూ అనుకున్నాను కానీ యిప్పుడు నన్నో సమస్య పట్టి పీడిస్తుంది. నేను, నా సంపాదన, ఆఖరికి నా జీవితం ఎవరి కోసం"— ఆవేశంగా అడిగాడు.

"మీ కోసం..."

"అంటే?"

# బ్యాడ్లక్

"అంటే... మీరు మీ జీవితం కోసం. మీ జీవితం మీ సంపాదన కోసం... మీ సంపాదన మీ సుఖం కోసం..."

"కేవలం నా ఒక్కడి కోసమే అనుకుంటే నా బ్రతుక్కి అర్థం లేదు."

"అయితే ఎవర్నయినా పెళ్ళి చేసుకోండి."

"తాడూ— బొంగరమూ లేని నన్నెవరు చేసుకుంటారు ?"

ప్రయత్నించండి. తప్పకుండా దొరుకుతారు."

"మిమ్మల్ని యిప్పుడు యిలా తీసుకొచ్చి మాట్లాడటం ఆ ప్రయత్నంలోని భాగమని మీకు అనిపించటం లేదా సునీతా?"— దీనంగా అడిగాడు.

"వాట్ నాన్సెన్సు యూ ఆర్ టాకింగ్ ... నీవేదో సభ్యత కలవాడవని స్నేహితుడిగా తలచి నీవు ప్రాధేయపడితే యిలా వచ్చాను. అంతేగాని యిలా బిహేవ్ చేస్తావని తెలిసివుంటే అప్పుడు నీకు తగిన గుణపాఠం నేర్పి వుండేదాన్ని. స్టుపిడ్..."

లేచి గబగబా బయటకు వచ్చింది.

హడావుడిగా బిల్లు పే చేసి సురేష్ పరిగెత్తుకుంటూ వచ్చి సునీతను కలిసాడు.

"సారీ ! సునీతా ! క్షమించు. ఇంకా చెప్పాల్సింది చాలా వుంది. ప్లీజ్..."

"డోంట్ హంట్ మి... నలుగుర్ని పిలిచి అల్లరి చేస్తాను" బెదిరించింది.

"పోనీ పిలవండి... నే చెప్పాలనుకున్నది ఆ నలుగురు సమక్షంలోనే చెప్తాను."

ఆగి కళ్ళె రజేసి చూసింది.

"సునీతా ! ప్లీజ్ నన్ను అపార్థం చేసుకోకు మీకు గుర్తుందా మీరు మొదటి జీతం తీసుకున్నరోజున మీ దగ్గర రూపాయి తీసుకున్నాను... అది..."

"నీవేమీ యివ్వనక్కర్లేదు..." ఈసడింపుగా చూసింది.

"అది రూపాయిగానే వుంటే యివ్వవలసిన అవసరం లేదు. కానీ అది మీ వాటాగా ఆరులక్షలయి కూర్చుంది. ఇదిగోండి 12 లక్షలరూపాయలకు చెక్కు. ఇందులో మీ వాటా ఆరులక్షలున్నాయి. నేను ఎన్నోసార్లు లాటరీ కట్టాను. అన్నిసార్లూ ఫెయిల్యాను. ఎందుకో మిమ్మల్ని చూసినప్పట్నించీ మీతో జాయింటుగా లాటరీ కట్టాలనిపించింది. అనుకున్నట్టుగానే అదృష్టం కలిసివచ్చింది. యీ కలిసొచ్చిన అదృష్టంలో మీరు నా భాగస్వాములు. అలాగే నా జీవిత భాగస్వామినిగా పాలు పంచుకునేందుకు మీకేలాంటి అభ్యంతరమూ లేకపోతే యీ డబ్బు మొత్తం పన్నెండు లక్షలు మీ పేర బ్యాంకులో వేద్దామనుకున్నాను. బ్యాడ్లక్. నేను దురదృష్టవంతుణ్ణి సునీతా ! పదండి. మీ వాటా ఆరు లక్షలు మీకు యిచ్చేస్తాను. మీ డబ్బు మీకు అందజేయటానికే మిమ్మల్ని యీ రోజు కలవు పెట్టమన్నాను."

సునీతకు మాట పెగలటంలేదు. అతన్నే చూస్తూ నిలబడి పోయింది.

